# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది. 25.01.2018.**

## మహిళల రక్షణ, సహాయ సమాచార అవగాహనా సదస్సు

సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు క్షేత్రస్థాయిలో పరిష్కార మార్గాలు చూపి వారికి తగు రీతిలో న్యాయం చేసి, మరియు వారికి సాధికారికతను అందించేందుకు ప్రభుత్వం ఆలోచనలను ఆచరణలో పెట్టేందుకు "మహిళా మిత్ర" పేరుతో ఒక ప్రత్యేక విభాగాన్ని రాష్ట్రంలోనే ప్రపథమంగా ఏర్పాటు చేయడం జరిగింది. సమస్యల వద్దకే పోలీస్ అనే నినాధంతో ఈ విభాగం పనిచేస్తూ, సమాజంలో మహిళలు ఎదుర్కొనే వివిధ సమస్యలకు పరిష్కారం చూపించడం, మహిళా హక్కులను కాపాడి, వారికి పూర్తి భరోసా, భద్రత కల్పించి ఆత్మస్థైర్యాన్ని అందించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించి వాటిని అమలు చేయడం జరుగుతోంది. ఆ దిశగా విజయవాడ నగర పోలీస్ ది.25.01.2017న మహిళా మిత్రను ప్రారంభించడం జరిగింది.

మహిళా మిత్రను ఏర్పాటు చేయడంతో పాటు ఎప్పటికప్పుడు మహిళా మిత్ర అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ నేపథ్యంలో మహిళ మిత్ర సభ్యులందరికి వివిధ అంశాలు మరియు మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు చేసిన చట్టాలు, వాటిని మెరుగైన రీతిలో ఏవిధంగా ఉపయోగించి సమస్యలలో ఉన్న మహిళలను మంచిచేయాలో అన్న విషయాలపై ది.25.1.18న సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ సముదాయంలో ఉన్న కమాండ్ కంట్రోల్ నందు అవగాహనా సమావేశం నిర్వహించడం జరిగింది.

విజయవాడ సిటీలో ఉన్న కళాశాలల్లో మహిళా మిత్ర బృందాలను ఏర్పాటు చేసి ఇందులో అధ్యాపకులను మరియు విద్యార్ధులను భాగస్వామ్యం చేయడం జరిగింది. భవిష్యత్తులో మహిళా మిత్ర కమిటీలు సమస్యల పరిష్కారం కోసమే కాకుండా, మహిళలకు మహిళా సాధికారత కోసం కృషి చేయడం జరుగుతోంది. ఈ కమిటీలు మహిళలు పని చేసే ప్రతి చోట ఏర్పాటు చేసి, వారికి ఎదురయ్యే ఇబ్బందులను సత్వరమే పరిష్కారించేందుకు కృషి జరుగుతుంది.

ది.25.01.2017 నుండి ఇప్పటి వరకు మహిళా రక్షక్ బృందాల ద్వారా 2207 మంది ఈవ్‌టీజర్‌లను అదుపులోకి తీసుకుని మార్పు దిశగా వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.

వివిధ కారణాలు, సమస్యలు, మనస్పర్ధల వలన కుటుంబ దగాదాలతో వచ్చే భార్యాభర్తలకు మొత్తం 219 మందికి, 169 మందిని మహిళామిత్ర ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించి సమస్యలు పరిష్కరించడం జరిగింది. అలాగే విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో మొత్తం 111 కళాశాలల్లో మహిళా మిత్ర కమిటీ సభ్యుల ద్వారా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

CLAPP కార్యక్రమం ద్వారా విజయవాడ నగర పోలీస్ శాఖ 07.12.2017 నుండి మహిళా సమస్యలపై వారికి ప్రత్యక కార్యక్రమం రూపోందించింది. వాసవ్య హహిళా మండలి మరియు అమెరికన్ కౌన్సులేట్ వారి సహాయంతో ఈ కార్యక్రమం రూపొందించడం జరిగింది.

పలువురు మాట్లాడుతూ మహిళా సయస్యలను సమన్వయంతో పరిస్కరించాలి, మహిళలను సమాజంలో పురుషులతో సమానం చూడాలి, మహిళలపై సమాజంలో ఉన్న భిన్న జాలన్ని తొలగించాలి, ఇప్పటి వరకు సాధించిన పురోగతిని భవిష్యత్తు ప్రణాళికగా ప్రజలలోకి తీసుకు వెళ్ళాలి, మహిళా మిత్ర సభ్యులతో చేసిన పనుల గురించి మాట్లాడాలి ప్రజలకు తెలియజేయాలి.

సమాజంలో మార్పుకంటే ముందు మనలో మార్పురావాలి, గతంలో మహిళలు పోలీసు స్టేషన్‌కు రావాలంటే భయపడేవారు ప్రస్తుతం మహిళలు ధైర్యంగా పోలీసుస్టేషన్‌కు వచ్చి వారి సమస్యలను చెప్పుకుంటున్నారు. మహిళా మిత్రసభ్యులు స్కూళ్ళకు, కాలేజీలకు వెళ్ళి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది.

**(మిగతాది రెండవ పేజిలో...)**

శ్రీమతి చన్నుపాటి విధ్యగారు మాట్లాడుతూ విజయవాడ పోలీస్ కమీషనర్ గారికు ముందుగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను కమీషనర్‌గారి చొరవతో ఈ మహిళామిత్ర, మహిళా రక్షక్ టీములను ప్రతిపోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేయడం తద్వారా నగరంలో జరుగుతున్న మహిళా వేదింపులను అరికట్టడం జరుగింది. సమాజంలో ప్రతి ఒక్కడు సైనికుని వలె పనిచేస్తే విజయవాడ నగరం ఎటువంటి నేరం జరగకుండా చూడవచ్చున్నారు.

జాయింట్ పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ మన విజయవాడ నగర పోలీస్ కమీషనర్‌గారు పిల్లలు అన్నా, మహిళలు అన్నా, వృధ్ధులు అన్నా అమితమైన ప్రేమ అని వారి రక్షనకొసం నగరం పోలీసు వారి ఆద్వర్యంల ఆపరేషన్ ముస్కాన్, మహిళామిత్ర, మహిళా రక్షక్, వృద్ధమిత్ర వంటి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ప్రదానంగా విజయవాడ నగరంలో మహిళలకు వచ్చే సమస్యలను వాసవ్యహహిళా మండలి వారి సహయంతో చాలా పరిష్కారించడం జరిగింది.

పోలీస్ కమీషనర్‌గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మహిళా సమస్యలపై అవగాహనరావాలి, సమాజంలో అందరికి తెలుసూ మహిళలను గౌరవించాలని కాని దాని అమలు పరిచే విషయానికి వస్తే దినిని పూర్తిగా మరిచపోతున్నారని సమాజంలో మహిళలకు ఎక్కడ ఎక్కడ ఎలాంటి పరిస్తుతులలో సమస్యలు వస్తున్నాయి అని గ్రహించాలి సమాజంలో మహిళలు అంరితో సమానం అని భావించాలి, సమాజంలో మహిళలు ఎలాంటి సమస్యలు వస్తున్నాయి వాటిని ఏవిదంగా ఎదుర్కోవాలి వాటికి ఎటువంటి చర్యలు తీసుకోవాలి ఇలాంటి సమస్యలను ప్రతి ఒక్కరు గ్రహించి వాటి పరిష్కారానికి తగిని చర్యలు తీసుకోవాలి. సమాజంలో ఒక మార్పు తీసుకురావాలి దానికి అందరూ కలసి ఇంకా ఏమైనా మార్పులు తేవాలాఅని ఆలోచన చేయాలి, ఈ మహిళామిత్ర కార్యక్రమము మహిళలగురించి, ఇది పోలీస్ కమీషనర్‌ది కాదు దీనిని రాష్ట్ర ప్రభుత్వ చేపట్టన కార్యక్రమం, ఈ రోజు రాష్ట్ర స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దబడి ప్రస్తుతం నూతన రాజదాని అమరావతి నవ్యాంధ్ర ప్రదేశ్‌గా అవతరించి సమాయంలో మహిళలకు వచ్చే సమస్యలను పరిస్కరించి రాభోయే రోజులలో ఇలాంటి కార్యక్రమాల గురించి ముందుముంరు ఇలాంటి కార్యక్రమాలు ఇంకా చేయాలని, స్కూళ్ళు, కళాశాలలో ఇలాంటి కార్యక్రమాలను ఇది ఒక ప్రక్రియలాగా కౌన్సిలింగ్ మరియు వర్కషాపులా పెట్టి వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని అనుకుంటున్నట్లు, పోలీస్‌స్టేషన్‌లో ఈ మహిళామిత్ర మహిళా రక్షక్ మెంబర్‌లు కమీటిగా ఉండి మహిళాసమస్యలను చాలావరకు పరిస్కరించారని, ప్రతి ఒక్క కాలనీలో, గ్రామంలో ఒక మహిళామిక్ర కమిటీ ఉండాలని, ఈ కమిటీ మహిళల సమస్యలను వారే పరిస్కరించేలా చూడాని ఈ విదంగా చేయుట వటన ప్రతి ఒక్కరు మనకు సహకరిస్తారని ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్‌గారు తెలిపారు.

ఇప్పటికే మహిళల సమస్యల పరిష్కారం కోసం విజయవాడ పోలీస్ శాఖ కృషి చేస్తున్నట్లు ప్రజల్లో ఆలోచన మొదలై చాలా వరకు అవగాహన వచ్చింది. నాగరికత మరియు నేరరహిత సమాజ స్థాపననే ధ్యేయంగా ప్రజలను భాగస్వాములుగా చేస్తూ, మహిళా మిత్ర ద్వారా విజయవాడ నగర పోలీసు శాఖ పురోగతి సాధిస్తూ ముందుకు వెళ్తుతుంది. ప్రతి పోలీస్‌స్టేషన్‌లో ఇద్దరు మహిళా కోఆర్డినేటర్‌లను నియమించి పోలీస్‌స్టేషన్‌లను ఆశ్రయించే మహిళలు మరియు యువతులకు సత్వర సహాయమందేలా చర్యలు తీసుకున్నాము. మహిళలు నిర్భయంగా పోలీస్‌స్టేషన్‌కు స్వేఛ్చాయుత వాతావరణంలో వచ్చి తమ సమస్యలను పరిష్కరించుకునే పరిస్థితులు వచ్చాయి.

ఈ కార్యక్రమంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్, లా & ఆర్డర్ 2 డిసిపి శ్రీ టి.కాంతి రాణ ఐపిఎస్, లా & ఆర్డర్ 1 డిసిపి డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్ గారు, అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి, క్రైమ్ ఎ.డి.సి.పి శ్రీమతి షేక్ ష్రీన్ బేగం గారు, నగరంలోని ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్‌లు, మహిళా మండలి సభ్యులు శ్రీమతి చెన్నుపాటి విధ్య గారు, శ్రీమతి కీర్తి గారు, మహిళా మిత్ర సభ్యులు, కౌన్సిలర్లు, కోఆర్డినేటర్‌లు, మరియు మహిళా రక్షక్ బృందాలు పాల్గొన్నారు.

-- xx --